తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
30 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :





# ఐక్యతతోనే విజయం

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలో ఓ పెద్ద యుద్ధమే జరుగుతూ ఉంది. ముఖ్యంగా తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా,అమలుపై అనిశ్చితి కొనసాగుతోంది. బీసీ రిజర్వేషన్ల అమలు జరగకపోతే భవిష్యత్ తరాల బీసీ ప్రజలు దారుణమైన ఫలితాలను అనుభవించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో "బీసీ ఉద్యమం" కేవలం రాజకీయ డిమాండ్ మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం కోసం సాగే సామాజిక పోరాటంగా మారింది.

- బీసీ జేఏసీల మధ్య కలిసి సఖ్యత అవశ్యం
- ఉద్యమానికి సమిష్టి కార్యాచరణ చేపట్టాలి
- బీసీ ధర్మ పోరాటంలో బీసీ దళ్ కీలక భూమిక
- సిద్ధాంతం ఒక్కటేనని గుర్తించాలని బీసీ మేధావుల అభిప్రాయం

హైదరాబాద్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :

ఈ పోరాటంలో వచ్చిన చిక్కంతా బీసీ నేతలు కలిసి పని చేయకపోవడమే. ఇక్కడ ఎవరినీ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆయా నేతలు తమదైన దారిలో బీసీల హక్కుల కోసం పోరాడుతూ ఉన్నారు. అందుకే వీరంతా వీలైనంత త్వరగా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. తెలంగాణలో మూడు వేర్వేరు జేఏసీలు బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ పేరుతో ఏర్పడ్డాయి. మొదటిది ఎంపీ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బీసీ జేఏసీ, రెండవది మాజీ న్యాయమూర్తి ఈశ్వరయ్య, చిరంజీవులు తదితరులతో ఉన్న బీసీ సాధికారత జేఏసీ, మరొకటి జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి నేతృత్వంలోని బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ. ఇందులో సంచార, అర్ధసంచార కులాలు, వృత్తి ఆధారిత సంఘాలు, మేధావులు, న్యాయవాదులు భాగమయ్యాయి. వీరందరి లక్ష్యం ఒకటే.. బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించడం. మార్గాలు వేర్వేరు కావడంతో ఐక్యతలో లోపం వచ్చింది. ఉమ్మడి తెలంగాణ ఉద్యమంలా "సమిష్టి కార్యచరణ" జరగకపోతే ఈ పోరాటం బలహీనమవుతుందనే భయం మేధావుల్లో పెరుగుతోంది.

**నిస్వార్థ సేవతో దుండ్ర కుమారస్వామికి గుర్తింపు**

జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి తనదైన శైలిలో పోరాటం చేస్తూ ఉన్నారు. కుమారస్వామి రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ప్రముఖ బీసీ నాయకుడు. కష్టం ఉందంటూ ఎవరు ఫోన్ చేసినా పరిగెత్తుకుని వెళ్లడం ఆయనకు అలవాటు. అణగారిన వర్గాలకు, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు (బీసీలు) సాధికారత కల్పించడానికి జీవితాంతం అంకితభావంతో పని చేస్తూ గుర్తింపు పొందారు. అవిశ్రాంత సేవ, నిస్వార్థ సేవతో గుర్తింపు సొంతం చేసుకున్న విద్యావేత్త దుండ్ర కుమారస్వామి. నేటి రాజకీయాల్లోని చాలా మందికి భిన్నంగా, కుమారస్వామి అధికారం కంటే భావజాలంతో బీసీ దళ్ ను నడిపిస్తూ ఉన్నారు. అన్ని రంగాలలో బీసీలకు సమాన ప్రాతినిధ్యం, అవకాశాలు ఉన్న సమాజం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

**పార్టీలకతీతంగా పోరాటం**


కొందరు బీసీ నేతలు పదవులు రాగానే సిద్ధాంతాలను గాలికి వదిలేస్తూ ఉంటారు. కానీ




దుండ్ర కుమారస్వామి అలాంటి వ్యక్తి కానే కాదు. బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న వ్యవస్థాగత వివక్ష గురించి కుమారస్వామికి అవగాహన పెరుగుతున్న చిన్న వయసులోనే, వారి హక్కుల కోసం వాదించడం తన బాధ్యతగా భావించాడు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ఆయన చురుకైన పాత్ర పోషించారు. 2015లో, ఆయన జాతీయ బీసీ దళ్ అనే సంస్థను స్థాపించారు. ఇది బిసి వర్గాలలో నాయకత్వం, అభివృద్ధిని పెంపొందించడానికి, అవగాహనను ప్రోత్సహించడానికి పోరాటం చేసే సంకల్పంతో ముందుకు వచ్చింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు. న్యాయం వాదిగా ఆయన అనుభవం అన్యాయాలను ఎదుర్కొంటున్న వారికి చట్టపరమైన మద్దతును అందించడానికి, బీసీ వర్గాలకు మరింత సమర్థవంతంగా సేవ చేసే సామర్థ్యాన్ని పెంచడానికి వీలు కల్పించింది. రిజర్వేషన్ల పెంపు, ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ మరియు వివిధ రంగాలలో బీసీల ప్రాతినిధ్యం కోసం వాదించే "బీసీ ధర్మ పోరాట"కు కూడా ఆయన నాయకత్వం వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మేధావులు, సమాజ నాయకులు మరియు కార్యకర్తలను నిర్వహించడం ద్వారా, సమాజంలో బీసీలు తమ సరైన స్థానాన్ని కోరుకునే వేదికను ఆయన సృష్టించారు.

బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం రాజకీయ ప్రక్రియ కాదు, ఇది సామాజిక న్యాయం కోసం చేస్తున్న యుద్ధం. జేఏసీల మధ్య భేదాలు సహజమే అయినా, సిద్ధాంతం ఒకటే అని గుర్తించాలి. ముఖ్యంగా రిజర్వేషన్ల సాధన, రాజ్యాధికార సాధన వైపు బీసీ నేతలంతా అడుగులు వేయాలి. బీసీలు ఐక్యమైతే, కేంద్రం కూడా తలవంచాల్సిందే. బీసీ ఉద్యమ ఉప్పెనను కేంద్ర ప్రభుత్వం అరచేతితో ఆపలేదు. అదే ప్రశ్న ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి ఎదురుగా నిలబడి అడిగే నాయకులు చాలా తక్కువ, సమాజమే తన కుటుంబం అని అనుకునే నాయకులు మరింత అరుదు. వారంతా కలిస్తేనే బీసీ నేతల లక్ష్యాలు సాకారమవుతాయి.



## కె షీట్ మాయ..!!

- రోగికి చికిత్స కోసం వాడిన మందుల నమోదులో జాప్యం
- వైద్య సిబ్బంది చేతివాటం డిశ్చార్జి తర్వాత మందుల నమోదు
- హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో లేని వైద్య సిబ్బంది
- అత్యవసర సమయంలో చరవాణిలో వైద్య సూచనలు చేస్తున్న డాక్టర్లు
- సరియైన వైద్యం మందక మృత్యువాత పడుతున్న పిల్లలు మాతృమూర్తులు

వార్త మెయిన్‌లో..




## కోత దశలో పంటలు.. నేలపాలు

- ఇటీవల కురుస్తున్న భారీ వర్షానికి భారీ నష్టం
- వరి ప్రతి మక్క నేలపాలు
- దిక్కుతోచని స్థితిలో రైతన్న

వార్త మెయిన్‌లో..




## గ్రామీణ రోడ్లకు మహర్దశ

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లూరి ఉమామహేశ్వర్



**కేశంపేట, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రా మీణ ప్రాంత రోడ్లకు మహర్దశ పట్టనుందని కొత్తపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లూరి ఉమామహేశ్వర్ అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కొత్తపేట గ్రామం కేశంపేట మండల కేంద్రానికి ఆర్ అండ్ బి నిధులతో , కొత్తపేట నుండి కొనాయిపల్లికి, సంతాపూర్ గ్రామం నుండి మురళి నగర్ వరకు హామ్ నిధులతో డబల్ బీటీ రోడ్లు మంజూరు కావడంతో మహేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి ఎన్నో సంవత్సరాలుగా అద్వానంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తపేట, కొనాయిపల్లి , సంతాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పట్లూరి మహేశ్వర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శంకర్

మాజీ ఎంపీటీసీ లంకాల సురేష్ రెడ్డి



**కేశంపేట, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** మండల అభివృద్ధి ప్రదాత ఎమ్మె ల్యే శంకర్ అని అల్వాల తాజా మాజీ ఎంపీటీసీ లంకాల సురేష్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని పాటిగడ్డ వాగుపై బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు , ఆర్ అండ్ బి రోడ్డు నుండి జడ్పీ రోడ్ వయా పాటిగడ్డ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శంకర్ కు పాటిగడ్డ గ్రామస్తుల తరఫున సురేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.


## ఎమ్మెల్యే శంకర్ తోనే అభివృద్ధి సాధ్యం

సంతాపూర్ మాజీ ఎంపీటీసీ రాజు



**కేశంపేట, అక్టోబర్ 29 (జనంసాక్షి):** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోనే మం డల అభివృద్ధి సాధ్యమవుతుందని సంతాపూర్ మాజీ ఎంపీటీసీ రాజు అన్నారు. మండల పరిధిలోని సంతాపూర్ గ్రామం నుండి మురళి నగర్ వరకు, కొత్తపేట గ్రామం నుండి కొనాయపల్లి వరకు బీటీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరు చేయడంతో రాజు హర్షం వ్యక్తం చేశాడు. బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగి పోనున్నాయన్నారు. కొనాయిపల్లి , సంతాపూర్ గ్రామాల ప్రజల తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఓయూ నవంబర్‌లో డిగ్రీ పరీక్షలు



**ఓయూ అక్టోబర్ 29 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకట న లో తెలిపారు. బిఎ, బికామ్ ,బిఎస్‌సి, బిబిఏ, బిఎస్ డబ్ల్యు , తదితర కోర్సుల మూడు, ఐదోవ సెమి స్టర్ రెగ్యులర్ పరీక్షలను నవంబర్ 12 నుంచి నిర్వ హించనున్నట్లు ప్రకటించారు. పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.in సూచించారు.

## చిట్టి గిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

- గ్రామ కమిటీ నూతనఅధ్యక్షులు గా ఎన్నికైన బక్కని రామచందర్



**నవాబుపేట్ అక్టోబర్ 29 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో బుధవారం బి ఆర్ఎస్ మండల పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని బి మండలంలోనిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించినారు. చిట్టి గిద్ద గ్రామనికి చెందినబిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అందరి ఆధ్వర్యంలో నూతన కమిటీని నిర్వహించి ఫేస్బుక్ ఫేస్బుక్ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ బిఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా బక్కని రామచందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేవెళ్ల జయపాల్ రెడ్డి, అయ్యగాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బ్యాగరీ అనంతయ్య, కార్యదర్శులుగా మర్మారి రమేష్, తరుణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దాసరి సందీప్, అధికార ప్రతినిధిగా అయ్యగాల నవీన్ ,యువజన విభాగం అధ్యక్షుల దాసరి ప్రదీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బక్కని శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షులుగా ప్రశాంత్ , మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఆసిఫ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి మరియు జెడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిల్వరీ గోవర్ధన్ ,విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం మండల నాయకులు శేఖర్, రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవాబుపేట్ ఎస్సై..పుండ్లిక్



**నవాబుపేట్ అక్టోబర్ 29 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలోఎడతెరిపి లేకుండా కోరుతున్న భారీ వర్షాలు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రహవా పరిస్థితి ని బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కూడా మరింత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో మండలం వివిధ గ్రామాల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పుండ్లక్ ఈ సందర్భంగా సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు జరిగిన సమాచారం ఇవ్వాలని అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలోఇండ్లు, పెంకుటిన్లు, రేకుల ఇండ్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి అన్నారు. చించల్పేట్, గంగ్యడా, ముబారక్పూర్, వాగులు, కుంటలు, దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. జాగ్రత్తగా పంటం పొలాలలో భారీ వర్షం వల్ల విద్యుత్ కు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రజలు ఎవరు కూడా నేటి ప్రహహం వేగంగా వెళుతున్న వాగులను, కాలు వలను, రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దు. సమయపాలన పాటించి, సురక్షిత ప్రాంతాలలో ఉండాలన్నారు. పాతబడిన ఇండ్లు శక్తిల వస్తులు ఉన్న భవనాలలో ఎవరు కూడా ఉండకూడదు ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశా లకు పిల్లలని ఆయన అన్నారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాలు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి ఇవ్వాలిఅవసరమైతే వెంటనే నవాబుపేట్ పోలీస్ స్టేషన్‌కు డయల్ 100.కి కాల్ చేసి ఏదైనా జరిగినసంఘటన ఉంటే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పుండ్లిక్ తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామా నికి చెందిన మంకు నాగరాజు అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒకే గ్రామానికి చెందిన పంబాల నందిని (19), మంకు నాగరాజు (22) ఇద్దరు ప్రేమిం చుకున్నారు. కాగా సోమ వారం నందిని తన ఇంట్లో ఉరేసుకుని చనిపోయింది. దీంతో మంగళవారం ఆమె కుటుంబ సభ్యులు బంధువులు కలిసి మంచాల పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. అనంతరం బాధిత కుటుంబానికి పరిహారాన్ని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇదిలా ఉండగా నందిని మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగరాజు ఆరుట్ల నుండి వెళ్లి ఆగపల్లి గ్రామంలోని తన అక్క వద్ద ఉన్నాడు. మనస్థాపానికి గురైన నాగరాజు ఆగపల్లీ నుండి పెత్తుళ్ల గ్రామం వెళ్ళే రోడ్ లో ఓ చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం గొర్రెల కాపరి మృతదేహాన్ని చూసి స్థానికులకు తెలపడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్ చౌరస్తాలో అమరవీరుల సంస్మరణ ప్రోగ్రాం



**ఉప్పల్ అక్టోబర్ 29 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో ప్రోగ్రాం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, ప్రయాణికుల సమక్షంలో విధి నిర్వహ ణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ఆశయాలను స్మరిం చుకుంటూ చట్టాలను గౌరవించి, రోడ్డు నియమాలను పాటించడం ద్వారా వారిని గౌరవి ద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ప్రభావం కురిసిన భారీ వర్షాలు

- వాగులో దిగబడిన కారు ట్రాక్టర్ సహాయంతో బయటకు తీసిన స్థానికులు
- అభివృద్ధి పనులకు ఆటంకం,పంటలకు తీవ్ర నష్టం
- బొంరాస్ పేట 30.2 మి.మీ,దుద్యాల 21.4 మి.మీ వర్షపాతం నమోదు

**బొంరాస్ పేట/ దుద్యాల్,అక్టోబర్ 29(జనంసాక్షి):** మొంథా తుఫాను ప్రభావంతో బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో భారీ వర్షాలు కురిసి జనజీవనం అస్తవ్యస్తమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇళ్లలోనే ఉండిపోయారు. భారీ వర్షానికి బురాన్పూర్ చిన్నవాగు ప్రాజెక్టు మత్తడి దూకడంతో చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు నుండి వాగులోకి కారు దిగబడడంతో స్థానికులు ట్రాక్టర్ సహాయంతో కారును వెలికి తీశారు. భారీ వర్షాల కారణంగా రెండు మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. గడచిన 24 గంటల్లో బొంరాస్ పేట 30.2 మి.మీ,దుద్యాల 21.4 మి. మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని ఏఎస్ఓ సుమలత తెలిపారు. భారీ వర్షాల తాకిడికి వరి,పత్తి,కంది సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ఆయా మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులు సూచించారు.



# వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (జనంసాక్షి):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో కోరారు. పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్తే నిర్వహించాలని ఆదేశించారు, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు మరియు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయా లని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ గారు తెలిపారు.



జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు. ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దు. సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి. పాతబడిన ఇండ్లు ,శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దు. ప్రమాదాలు జరగకుండా తక్షణ మే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలి. వర్షాకాలానికి సంబం ధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి.

ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు డైల్ 100 కి పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కాగ్నా నదిలో కొట్టుకువచ్చిన వ్యక్తి ... రక్షించిన యువకులు

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (జనంసాక్షి) :** కాగ్న మరోసారి ఉగ్రరూపం దాల్చింది. తుఫాన్ ప్రభావంతో పొంగి ప్రవహిస్తుంది. గత నెలలో కాగ్న ఉగ్రరూపాన్ని కల్లారా చూసిన జనం అప్రమత్తమయ్యారు. గతంలో పశువులు ఇప్పుడు జనం కాగ్నకు బలికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే కాగ్న నది వరదలో కొట్టుకపోతున్న ఒక వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు కాగ్నకు ఎదురీది సాహసం చేసి రక్షించారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలోని వీర్ శెట్టిపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే మొంథా తుఫాన్ ప్రభావం వల్ల వికారాబాద్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావం వలన వాగులు వంకలు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. తాండూర్ మండలంలో కాగ్నా నది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుంది. బుధవారం నరసింహులు అనే వ్యక్తి కాగ్నా నది వరదలో కొట్టుకపోతూ రక్షించండి అంటూ కేకలు వేశాడు. కాగ్న నదికి ఒడ్డున ఉన్న వీరిశెట్టిపల్లి గ్రామస్తులు గమనించి ఆ వ్యక్తిని రక్షించడానికి విశ్వ ప్రయత్నం చేశారు. కానీ కాగ్న నదిలో వరద ఉధృప్తంగా ప్రవహిస్తున్న కారణంగా వరద లో కొట్టుకపోతున్న వ్యక్తి కాగ్నకు మధ్యలో ఉన్నాడు. దీంతో గ్రామస్తులు నదిలో కొట్టుకపోతున్న వ్యక్తిని రక్షించడానికి ఎన్ని ఉపాయాలు చేసినా ఫలించలేదు. దీంతో విరుశెట్టిపల్లికి చెందిన హరీష్ శ్రవణ్ అనే ఇద్దరు యువకులు సాహసం చేసి నదిలోకి దూకి యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందిన నర్సింలు అనే వ్యక్తిని రక్షించారు. ఇద్దరు యువకులు నదిలోకి దూకి మెల్లమెల్లగా ఒడ్డుకు చేర్చే ప్రయత్నం





చేయగా గ్రామస్తులు నదిలోకి తాళ్లను విసిరి వేయగా తాళ్ళను పట్టుకొని నదిలో కొట్టుకుపోతున్న నర్సింలను రక్షించారు. అంతేకాకుండా మెరుగైన వైద్యం కోసం 108కు సమాచారం అందించారు. సకాలంలో 108 సంఘటన స్థలానికి చేరుకుంది. దీంతో బాధితున్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగ్న నదిలో కొట్టుకపోతున్న నర్సింలను ధైర్య సాహసాలు చేసి రక్షించిన యువకులను అధికారులు గ్రామస్తులు అభినందించారు.

# బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్ల పై సమావేశం

- భక్తులకుఎలాంటిఇబ్బందులురాకుండాచూడాలి
- మాజీసర్పంచ్ కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (జనంసాక్షి)** : మంచాల మండలం ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నవంబర్ 5 నుంచి జరిగే బుగ్గరామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్ల గురించి దేవాలయశాఖ అధికారులు.దేవాలయకమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చే



భక్తుల వాహనా లకోసంఏర్పాటుచేసే పార్కింగ్ స్థలం వేలంపాట నిర్వహించడం జరిగింది,ఈ వేలంపాటలో ఆరుట్ల గ్రామానికి చెందిన గుడ్డిమల్ల గిరి ముదిరాజ్ పార్కింగ్ వేలం 2లక్షల 5వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నాడు. ఈ సమావేశానికి మంచాల వ్యవసాయ సహకార సంఘంచైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగరవిష్ణువర్ధన్,రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ, బుగ్గ రామలింగేశ్వర స్వామి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మల్రెడ్డిరం గారెడ్డి సహకారంతో కబీర్దాస్ మందిరం గుట్టపైకి సిసిరోడ్డు, దాతలసహకారంతో లడ్డుకౌంటర్ నిర్మాణం, బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం నుండి బుగ్గతండ వరకు రోడ్డు నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఎమ్మెల్యేమల్, రెడ్డిరంగారెడ్డి గారి సహకారంతో రాబోయే రోజుల్లో బుగ్గరామలి ంగేశ్వరఆలయాన్నిమరింత అభివృద్ధిచేయిస్తాం అని అన్నారు. దేవాలయకమిటీసభ్యులు అధికారులు స్వామిదర్శనానికివచ్చేభక్తులకు అన్నివిధాలుగా సౌకర్యాలుకల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలోఎంపీఓ ఉమారాణి, పంచా యతీ కార్య దర్శి వెంకటేష్,బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయం ఈవో శ్రీనివాస్ రేడ్డి, దేవాల యకమి టీసభ్యులు, ఆనంగళ్లయాదయ్య, వెదిరె.రమణారెడ్డి, మానిపాటివెంకటేష్, ఎన్నుదులసురేష్, దాసరమోనిరమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాకేత్ కాలనీ అభివృదికి అన్ని విధాలా కృషి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** సాకేత్ కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధ వారం కాప్రా డివిజన్ పరిధిలోని సాకేత్ కాలనీలో 44 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన స్టీమ్ వాటర్ డ్రైన్ నీ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ అధ్యక్షులు జివిఎస్ రావు, జాయింట్ సెక్రెటరీ రవీందర్రావు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భైరీ నవీన్ గౌడ్ సాకేత్ కాలనీ అధ్యక్షులు జివిఎస్‌రావు, జాయింట్ సెక్రటరీ రవీందర్‌రావు, కోశాధికారి చంద్రశేఖర్, రాజేశ్వర్‌రావు, నిరంజన్‌రావు, జగన్‌నాథరావు, శ్రీనివాసరావు, సాకేత్ స్వర్ణ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కళ్యాణ్ పాల్గొన్నారు.



# చెట్ల పొదల్లో గుర్తు తెలియని శిశువు లభ్యం

- చేరదీసిన స్థానికులు
- శిశు విహార్‌కు తరలించిన పోలీసులు
- కేసు నమోదు



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** అర్ధరాత్రి 2గంటల సమయంలో చెట్ల పొదల్లో నుంచి శిశువు ఏడుపు గమనించిన స్థానికులు వెళ్లి చూడగా చెట్ల పొదల్లో వర్షం పడుతుండగా అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిపోవడంతో స్థానికులు చేరదీశారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండలం మల్కాపహడ్ తండా సమీపంలోని ఇటుక బట్టిల దగ్గర చెట్ల పొదల్లో నుండి శిశువు ఏడుపు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న చౌదర్ గూడా మండల పోలీసులు శిశువును స్వాధీనం చేసుకొని అమీర్ పేట్ లోని శిశు విహార్ కు తరలించరూ అంగన్ వాడి టీచర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌదర్ గూడా మండల ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# ఘనంగా గురుకుల మహిళ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల బుధవారం రోజున ఫ్రెషర్స్ పార్టీ షామీర్ పేట్‌లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. చేతన విద్యార్థులందరి ఉద్దే శించి అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మేఘ స్రవంతి,కల్చరల్ కోఆర్డినేటర్స్ జి ధనవేణి, అంతుల్ , అధ్యాపక బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వ్యవసాయ శాఖ మంత్రికి విన్నపించిన సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి

**తలకొండపల్లి అక్టోబర్ 29 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ దాటికి గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నష్టపో యిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తలకొండపల్లి సింగల్ విండో చైర్మ న్ గట్ల కేశవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, తో చరవాణిలో మాట్లా డారు.పత్తి పంట నష్ట తీవ్రతను వివరిం చారు.పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని,రంగు మారిన పత్తి,తో పాటు తడిసిన పత్తిని సీసీఐ ద్వా రా కొనుగోలు చేయాలని మంత్రిని కోరారు .తలకొండపల్లి మండ లంలో 6500 ఎకరాలో పైగా పత్తి పంటను రైతులు సాగు చేశారని, పత్తి తీసే సమయంలో తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుం డటంతో పూర్తిస్థాయిలో పత్తి పంట దెబ్బతి ందని ఆయన మంత్రితో ఆవేదన వ్యక్తం చేశారు.ఆందోళన చెందు తున్న రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకొని బాసటగా నిల్వాలని ఆయన మంత్రి కోరినట్లు తెలిపారు.



# మణికొండలో సముద్రాల వాణి, రమేశ్ బీఆర్ఎస్‌లో చేరిక



రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి): మణికొండ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు సముద్రాల వాణి, ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ సముద్రాల రమేశ్ మణికొండ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ ఆధ్వర్యంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాలనదక్షతకు ఆకర్షితులై, కేటీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని బీఆర్ఎస్ లో చేరానని ఆయన తెలిపారు.

## క్యాన్సర్ నివారణకు సరైన నోటి ఆరోగ్యం ముఖ్యం



ఖైరతాబాద్, అక్టోబర్ 29 (జనంసాక్షి) : నోటి ఆరో గ్యం అంటే దంతాలు,చిగుళ్ళు మాత్రమే కాదని, మంచి నోటి ఆరోగ్యం కేవలం శుభ్రమైన దంతాల ను కలిగి ఉండటం కంటే ఎక్కువ అని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా (ఎండీఎస్,పీహెచ్డీ)బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ నోటి ఆరోగ్యం మొత్తం శ్రేయస్సు యొక్క మూ లస్తం భం అన్నారు. గుండె జబ్బులు, మధుమేహం, కొన్ని క్యాన్సర్‌ల వంటి పరిస్థి తుల ప్రమాదాలను తగ్గి స్తుంద న్నారు. క్యాన్సర్ నివారణలో సవరించదగిన ప్రమా ద కారకంగా ఇది ఎక్కువగా గుర్తించబడిం దని తెలిపారు. డాబర్ రెడ్ పేస్ట్ వంటి ఆయుర్వేద పేస్ట్‌తో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, ఫ్లాసింగ్, యాంటీ బాక్టీరి యల్ మౌత్‌వాష్ ఉప యోగిం చడం వంటి అలవాట్లతో బ్యాక్టీరియా భారాన్ని తగ్గిం చడం ద్వారా ప్రమా దాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.

# రైతులకు చెక్కులను పంపిణీ చేసిన

## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



మహేశ్వరం,అక్టోబర్ 29 (జనంసాక్షి): భూ సేకరణకు సంబంధించిన సమ్మతి పత్రం ఇచ్చిన రైతులకు 10 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశామని కందు కూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు.బుధవారం కందుకూరు ఆర్డీవో కార్యాల యంలో కందుకూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడు తూ.. .టీజీఐఐసీకీ ఎకరా భూమి ఇచ్చిన రైతులకు 121 గజాల స్థలాన్ని కేటా యించా మన్నారు. నేడు,రేపు ఆర్డీవో కార్యాలయంలో రైతులకు చెక్కులు ఇస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ యాదగిరి,రైతులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో వ్యక్తి అదృశ్యం



రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి): శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం ఊటుపల్లి గ్రామానికి చెందిన బండ్లమూడి రామదేవి భర్త రాందాస్(45) అక్టోబర్ 28న ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుండి ఎవరికీ చెప్పకు ండా వెళ్లిపోయాడు. గత నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాందాస్‌కు మద్యం అలవాటు ఉండగా, మతి స్థిమితం కూడా సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. రాందాస్ కోసం బంధువుల ఇళ్లలో, పరిసరాల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. తప్పిపోయిన వ్యక్తి ఎత్తు 4.5 అడుగులు, చామనచాయ, తెలుపు రంగు చొక్కా, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని ఫిర్యాదు లో తెలిపారు. ఈ మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల ప్రజల అభివృద్ధి సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, అక్టోబర్ 29 (జనంసాక్షి): పేదల ప్రజల అభివృద్ధి సంక్షే మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో 70 మంది లబ్ధిదారులకు రూ.74 లక్షల 8వెల 54 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను నిరంతర ప్రక్రియగా కొనసాగించడం జరుగుతున్నదన్నారు. ఇందిరమ్మ ఇల్లు, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రేషన్ లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణీ తదితర పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికి గెలిపించాలని ఆయన కోరారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి మరింత బలం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ. మధుసూదన్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, తహశీల్దార్ కృష్ణయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎస్. బల్వంత్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, సర్పంచులు మధుసూదన్ గుప్తా, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, పాండు, పి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

## మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు



మొయినాబాద్ అక్టోబర్ 29 (జనంసాక్షి): జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల అశోక్ యాదవ్ మరియు నాయకులు కార్యకర్తలు నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లగోల్ల అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఊహించని విధంగా భారీ మెజారిటీతోని నవీన్ యాదవ్ గెలుస్తున్నాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో పాటీ ప్రసాద్ రెడ్డి, నందకిషోర్ యాదవ్, ఫైల్మాన్ శ్రీనివాస్ యాదవ్, అత్తాపురం సదానందం గౌడ్, బైకని మల్లేష్ యాదవ్, నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### మండల అభివృద్ధి అధికారి సంధ్య



మొయినాబాద్ అక్టోబర్ 29 (జనంసాక్షి): మండలంలో కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొయినాబాద్ మండల అభివృద్ధి అధికారి సంధ్య పేర్కొ న్నారు. బుధవా రం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సముద్రంలో ఏర్పడిన అల్పవడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రజలకు ఎంతో నష్టం చేకూరే అవకాశం ఉందన్నారు. కురుస్తున్న వర్షాల సందర్భంగా గ్రామాల లోని ప్రజలు అత్యవసర ఉంటే తప్ప బయటకు రాకూడదని తెలిపారు. ముఖ్యంగా పురాతన ఇళ్లల్లో ఉన్న వారు ముందస్తుగా వేరే ప్రాంతాన్ని ఎంచుకోవాలని ఆమె కోరారు. ఆయా గ్రామాలలోని చెరువులు, కుంటల వద్దకు వాగుల వద్దకు వెళ్ళకూడదని ప్రమాద హెచ్చరికలు ఉన్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించా మొయినాబాద్ మండలంలో బుధవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వరద నీరు ఎక్కువై వాగులు ప్రవహించే అవకాశం ఉందన్నారు. ప్రజలు తుఫాన్ వర్షంతో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మధుయాష్కి గౌడ్ ను సన్మానించిన

### బొడ్రాయి ఉత్సవ సమితి



హయత్ నగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి): హయత్ నగర్ గ్రామ బొడ్రాయి ఉత్సవ సమితి ప్రతినిధులు ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సహకారం అందించిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ను వారి నివాసం లో కలసి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ ప్రతినిధులందరినీ మధుయాష్కి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ కళ్లెం రవీందర్ రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, ప్రతినిధులు నక్క దర్శన్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, తాటి చెట్టు సునీల్ గౌడ్, సిహెచ్ రమేష్, గజ్జి భాస్కర్ యాదవ్, వెంకటేష్ గౌడ్, కళ్లెం శంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, అక్టోబర్ 29 (జనంసాక్షి): గత నెలలో పడిన భారీ వర్షాల వల్ల హయత్ నగర్ డివిజన్లోని పద్మావతి కాలనీలో వరద నీటి ప్రవాహానికి ధ్వంసమైన భూగర్భ డ్రైనేజ్ మ్యాన్ హెూల్ మరమ్మతులు దాదాపు పూర్తి కావడం మరలా బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షానికి ఎగువ నుండి వస్తున్న నీటి ప్రవాహానికి మరలా భూగర్భ డ్రైనేజ్ మ్యాన్ హెూల్, సీసీ రోడ్ కుంగిపోవడం తో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారీ వర్షం లోను సంబంధిత జలమండలి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల పట్ల ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. హయత్ నగర్ డివిజన్ కు ఎగువ నుండి వస్తున్న భారీ వరద నీటిని వరద నీటి కాలువలోకి మరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భూగర్భ డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్, వరద నీటి కాలువల వద్ద వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా అడ్డుగా ఉన్న చెత్తా, చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిం చాలని వారు సూచించారు. వర్షాలు తగ్గిన వెంటనే వీలైనంత త్వరగా పద్మావతి కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హెూల్ మరమ్మతులను పూర్తి చెయాలని వారు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ రమేష్ బాబు,డి ఈ దామోదర్, జలమండలి డీజీ ఎంరాజ్ గోపాల్, ఏఈహేమ నాయక్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావుకు

# డిప్యూటీ మేయర్ పరామర్శ



హైదరాబాద్ (జనంసాక్షి) : మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు తండ్రి కీర్తిశేషులు తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి హరీష్ రావు నివాసంలో ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు. తన్నీరు సత్యనారాయణ ప్రజాసేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా, సమాజ అభ్యున్నతికి కృషి చేసిన నేతగా గుర్తు చేసుకున్నారు. తమ ప్రార్థనలు సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, హరీశ్ రావు కుటుం బానికి భగవంతుడు ధైర్యం, శాంతి ప్రసాదించాలని కోరుతూ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

**హైదరాబాద్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరు పుకుంటారు. భారత దేశంలో మాత్రం అక్టోబర్ 30న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అక్టోబర్ 31వ తేదీన హత్యకు గురైన రోజు కాబట్టి అక్టోబర్ 31న ఈ దినోత్సవాన్ని జరుపుకోరు). ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాల మంది ప్రజలు తమ డబ్బును తమ పోపుల డబ్బాలలో, ఇంట్లో ఉండే పరుపు కింద, ఇంట్లో ఉంచడం లాంటివి చేస్తుంటారు. ఆ పొదుపు ఇతర మార్గాలలో చేస్తే చేసిన పొదుపుకు ఆదాయం సమకూరడంతో పాటు దీర్ఘకాలిక ప్రయో జనాలు పొందుతారు, వాళ్ళ అందరికి చెతన్యపరిచేలా అవగాహనా పెంచే ఉద్దేశ్యంతో ఈ పొదుపు దినోత్సవాన్ని స్థాపించి నిర్వహిస్తున్నా రు ఇది వ్యక్తులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరం చేయడానికి కి పొదుపు మరియు ఆర్థిక భద్రతను ప్రోత్సహిస్తుంది. ప్రపంచ పొదుపు దినోత్సవం యొక్క ముఖ్య ఉద్యేశాలు ఆర్థిక బాద్యతమ్ దృష్టి సారించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుంది. డబ్బు ఆదా చేయడం మరియు ఇతర మార్గాలలో పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రాబడి లభిస్తుంది, తద్వారా ఒకరి భవిష్యత్తుకు గణనీయమైన నిశ్చలమైన పరిస్థితి ఏర్పడుతుంది.పొదుపు చేయవలసిన అవసరం, పొదుపు చేయడానికి అందుబాటులో ఉన్న వివిధ రంగాలపై సమాచారాన్ని సామాన్య ప్రజలకు వ్యాప్తి చేయడానికి ఈ పొదుపు దినోత్సవ ముఖ్య లక్ష్యం. 'పొదుపు' అంటే వనరులన్నింటినీ ఒకేసారి ఖాళీ చేయకుండా తెలివిగా అవసరాలకు తగ్గట్టుగా జాగ్రత్తగా ఉపయోగించడం. ఆదాయ అభివృద్ధి గణనీయంగా పెంచుకోవడం అందువల్ల, బ్యాంకులు, ఇతర వాణిజ్య వ్యాపారాలు పొదుపు, పెట్టుబడి సంస్కృతిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రతి పేదవారికి బ్యాంకు ఖాతా ఉండాలనే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన అనే ప్రత్యేక పథకాన్ని ప్రజలకు అందించింది వారితో జీరో బ్యాంకు అకౌంట్ ఖాతాలను తెరిపించి ఆదా గురించి అవగాహనా కలిగించారు. విద్యా వ్యవస్థలో పొదుపు గురించి ముఖ్యమైన భావనలు చాలా ఉన్నాయి, కానీ క్షేత్రస్థాయిలో నుంచి భావాలకు బలం అందిస్తూనే పొదుపుపట్ల ప్రతి ఒక్కరికి అవగాహనా వస్తుంది, జీవితంలో స్థిరమైన జీవితాన్ని పొందాలన్న, వారసత్వాల భవిష్యత్తుకు స్థిరమైన ఉజ్వల భవిష్యత్తును అందించాలన్నా ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలి, కచ్చితమైన రాబడులకోసం పొదుపు సూత్రాలను పాటించాలి. డబ్బు నిర్వహణ లోపిస్తే జీవితచరమాంకంలో బ్రతుకు దుర్లభంగా మారుతుంది. చుట్టూ ఉండే సమాజాన్ని పరిశీలిస్తే పొదుపు విలువ ఏమిటి అనేది తెలుస్తుంది, ఈ పొదుపు అనేది మను షులదే కాదు దేశానికి కూడా చాల అవసరం, ప్రజల్లో కష్టపడి సంపా దించాలి అనే స్వశక్తిని అందించకుండా ఉచితాల నెపంతో ప్రజలకు అవసరం లేకపోయినా,ఉచితాలు అందించి దేశాలు దివాళా తీసిన సంఘటనలు ఎన్నో కనిపి స్తున్నాయి.. ఇది ఒక వ్యక్తికి మాత్రమే కాదు, కుటుంబానికి, దేశానికి కూడా వర్తిస్తుంది. ప్రజలకు ఉచితాలను పంచడం ద్వారా వారికి సంపాదిం చుకునే శక్తీ పట్ల ఆసక్తి కోల్పో తారు, పొదుపు చేయాలి అనే ఆలోచన రాదు, అనవసరమైన ఉచితాలు ఇవ్వకుండా వైద్యం విద్య కు ప్రాధాన్యం ఇచ్చి వీటి ని ప్రజలకు ఉచితం ఇవ్వగలిగితే ప్రజలు సంపాదించానికి, పొదుపు చేసుకోవడానికి ఆసక్తి చూపుతారు. ఉచితాలు అందించే ఏ ప్రభు త్వమైనా, దేశమైన ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేయడమే అవుతు ంది. ప్రజలకు పొదుపు చేయ డం అలవాటు చేసి, బ్రతకడం నేర్పిస్తే దేశం శక్తీవంతమైన దేశంగా మారుతుంది, పొదుపు ఒక మదుపు అనే సూత్రాన్ని చిన్నారులకు చిన్న ప్పటి నుంచే అలవాటు చేస్తే వారికి స్థిరమైన భద్రత వస్తుంది. ప్రజలు భద్రతతో ఉన్నారంటే దేశం పటిష్టమైన స్థానంలో ఉంటుంది. పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత. బాధ్యత మరిస్తే మనిషి పతనమే.పొదుపుజీవి తా నికి క్రమపద్ధతిలో నడిపిస్తుంది. ఆదమరిస్తే అగాధంలోకి తోసేస్తుంది.






**డాక్టర్ వై సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్.**
**9393613555, 9493613555.**

# విరాహత్ అలీపై అసత్య ప్రచారం తగదు

- **జర్నలిస్టుల హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నారు**
- **చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్**



**హైదరాబాద్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** జర్నలిస్టుల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ, మీడియా స్వేచ్ఛ మరియు మానవ హక్కుల రక్షణ కోసం మడమతిప్పని పోరాటం చేస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీపై జరుగుతున్న అసత్య ప్రచారం గర్హనీయమని చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్‌లు, కోశాధికారి అజం ఖాన్, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో విరాహత్ అలీ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, తప్పుడు అర్థాల దిశగా మలచడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపు –ఓటములు సహజం. కానీ వాటిని వ్యక్తిగత ద్వేషంగా మలచడం జర్నలిస్టుల విలువలకు విరుద్ధం అని వారు స్పష్టం చేశారు. కొంతమంది ప్రత్యర్థి సంఘాల నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం విరాహత్ అలీపై దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ నిజాన్ని తెలిసిన జర్నలిస్టులు అటువంటి అసత్యాలను నమ్మరని మాకు పూర్తి విశ్వాసం ఉంది, అని వారు తెలిపారు. మూడు దశాబ్దాలుగా విరాహత్ అలీ వేలాది మంది జర్నలిస్టులకు అండగా నిలిచారని, పత్రికా రంగం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు గుర్తుచేశారు. జర్నలిస్టుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణలో ఆయన పాత్ర విశేషమైనదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. "జర్నలిస్టు ఉద్యమాలతో పాటు అనేక ప్రజా ఉద్యమాల్లోనూ విరాహత్ అలీ చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఆయన నాయకత్వానికి రాష్ట్రవ్యాప్తంగా మీడియా పూర్తి మద్దతు ఉందని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు.

# పెగా బ్లూప్రింట్‌లో అధునాతన భద్రతా ఫీచర్లు

## గ్లోబల్ సంస్థల కోసం అడ్వాన్స్‌డ్ ప్రైవసీ, సెక్యూరిటీ రక్షణ



**హైదరాబాద్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెగాసిస్టమ్స్ కృత్రిమ మేధ ఆధారిత వర్క్‌ఫ్లో డిజైన్ ప్లాట్‌ఫారమ్ పెగా బ్లూప్రింట్ కు నూతన ప్రైవసీ, సెక్యూరిటీ సామర్థ్యాలను జతచేసింది. ఇది యూఎస్, యూకే, ఈయూ, ఆస్ట్రేలియా, సింగపూర్ ప్రాంతాలలో స్థానిక డేటా నిల్వ సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు క్లయింట్ ప్రైవేట్ క్లౌడ్ స్టోరేజ్ ఆధారిత యాక్సెస్ నియంత్రణను బలోపేతం చేస్తాయి. దీంతో గ్లోబల్ టీమ్స్ ఎక్కడ ఉన్నా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ కలిసి పని చేయడం మరింత సుల భం అవుతుంది. ఈ అప్‌డేట్స్‌తో పెగా బ్లూప్రింట్ ప్రపంచవ్యాప్తంగా ప్రాంతాల వారీ డేటా రీజనలైజేషన్, కస్టమర్ స్థాయి ఫైల్ స్టోరేజ్ వేరు చేసే విధానాలకు మద్దతుగా ఉన్న మొదటి కృత్రిమ మేధ ఆధారిత ఎం టర్‌ప్రైజ్ డిజైన్ ఇంజిన్‌గా నిలిచింది. దీంతో వివిధ దేశాలలో కార్యకలాపాలు నిర్వహి స్తున్న సంస్థలు సరిహద్దులు దాటి పని చేసే సందర్భాలలో మరింత భద్రతతో నియంత్రణ తో చట్టబద్ధత ప్రమాణాలకు అనుగుణంగా ఉండగలవు.

# వర్షంలోనూ బీఆర్ఎస్ ప్రచార జోరు





**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** ప్రచారానికి, ప్రజలతో మమేకం కావటానికి వర్షం అడ్డంకి కాదని ఆత్మస్థైర్యం ముఖ్యమని నిరూపించారు మాగంటి సునీత. బుధవారం శ్రీనగర్ కాలనీ డివిజన్ లోని వడ్డెర బస్తి, సుభాష్ నగర్ లలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషాతో కలసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ వర్షాన్ని లెక్క చేయకుండా గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీవాసులు ఆత్మీయంగా పలకరించి గోపన్న సేవలను మర్చిపోమని, జూబ్లీహిల్స్ గడ్డపై బీఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగిరి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ,కిడ్నాప్ కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి) :**
ఓ మైనర్ బాలికను అత్యాచారం చేయడంతోపాటు కిడ్నాప్ కు పాల్పడినందుకు ఓ నింది తుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన ఘటన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. సైబరాబాద్ క్రైమ్స్ విభాగం డిసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ నియోజక జగద్గిరిగుట్ట వడ్డెర బస్తికి చెందిన సంతుల శివ(24) గచ్చిబౌలి ప్రాంతంలో టీ స్టాల్ ను నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఇదే ప్రాంతంలో నివాసముండే ఓ మైనర్ బాలిక(17) ను 2023 సెప్టెంబర్ 10న అతను మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టి మెల్లిగా మాటలు కలిపి కిడ్నాప్ కు పాల్పడ్డాడు. కాగా సదరు బాలిక తండ్రి 11 సెప్టెంబర్ 2023 న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు. అయితే కిడ్నాప్ అనంతరం బాలికపై సంతుల శివ అత్యాచారానికి సైతం పాల్పడినట్లు నిందితుడు శివ ను అదే నెల 18 న అదుపులోకి తీసుకొని చేపట్టినవిచారణ లో తేలిందని గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ వివరించారు.

దీంతో మైనర్ బాలికపై బెదిరింపుతోకూడిన లైంగిక దాడితోపాటు కిడ్నాప్ కేసులు కూడా నమోదు చేసి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను విధించడంతోపాటు అత్యాచారానికి గురైన బాలికకు 5 లక్షల కాంపెన్సేషన్, నిందితుడికి జైలుతో పాటు 5 వేల రూపాయల అపరాధ రుసుమును శిక్షగా విధించడం జరిగిందని డిసిపి వివరించారు.

బాలిక దళిత సామాజిక వర్గానికి చెందినది కావడంవల్ల శివ పై ఎస్సి ఎస్టీ యాక్ట్ ను కూడా విధించడం జరిగిందని తెలిపారు.

# కన్నుల పండువగా దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం



**కాప్రా , అక్టోబర్ 29, (జనంసాక్షి) :** నాగారం ఎస్ వి నగర్ రోడ్ నెంబర్ 8 లో శ్రీ లక్ష్మీ గణపతి అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానంలో బుధవారం శ్రీ కోదండ రామాంజనేయ స్వామి, శ్రీ వల్లి దేవసేనా సహిత సుబ్రహ్మణ్యస్వామి, నాగబంధ, మృత్యు ంజయ, మేధా దక్షిణామూర్తి, అభయాంజనేయ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజా, పుణ్యాహవాచనం, రుద్రాభిషేకం, రుద్రహోమం, చండీ పారాయణాలు, చండీ హోమం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ బిం బప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, బలిహరణ, ప్రాణప్రతిష్ఠ, కళాన్యాసం, కుంభాబిషేకం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. సప్త సహస్రాధిక ప్రతిష్ఠాపనాచార్యులు జక్కి కృష్ణావధాని, నరహరి అవధాని, పిరాట్ల హేమదుర్గా రామకృష్ణ శర్మ, హరిపవన కుమార శర్మలచే వింశతి (20) సంఖ్యాక ఋత్విగ్వరేణ్యులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంవిఎల్ఎన్ శాస్త్రి, ఆలయ ప్రధా న అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, సహాయకులు జమ్మలమడక శ్రీరమణ శర్మ, ఆలయ అధ్యక్షులు నాగేంద్రగుప్త, పీవీవీ. సత్య నారాయణ నరసింహస్వామి గౌడ్, మారెళ్ల వెంకటేశ్వరావు, పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో తలకొండపల్లిలో భారీ వర్షం

- మొంథా తుఫాన్ తో తలకొండపల్లిలో భారీ వర్షం పొంగి పొర్లుతున్న చెరువులు,కుంటలు,కూలిన ఇండ్లు
- పత్తి,వరి చేను,పంటలకు తీవ్ర నష్టం



**తలకొండపల్లి అక్టోబర్ 29(జనంసాక్షి):** మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావంతో తలకొండపల్లి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగు వంకలు పొంగిపొర్లడంతో చెరువులు, కుంటలు, నిండి అలుగులు పారుతున్నాయి.అకాల వర్షంతో పత్తి,వరి పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది.మంగళవారం రాత్రి భారీ వర్షం కురవడం వల్ల మండలంలోని రాంపూర్ సూర్యరావు చెరువు,మొండికుంట, చౌదర్ పల్లి గ్రామంలోని పెద్ద కుంట,చీపునుంతల గ్రామంలోని అమ్రాయి చెరువు,పడకల్ గ్రామంలోని పాతోని కుంట చెరువులు నిండి మత్తడి పోస్తున్నాయి.ఇలాగే మరో రెండు రోజులు వర్షం కురిస్తే మండలంలోని మరి కొన్ని చెరువులు నిండి అలుగులు పారే అవకాశాలు మెండుగా ఉన్నాయని అధికారులు తెలిపారు.మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావంతో జన జీవనం స్తంభించడంతోపాటు చేతికొచ్చిన పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో పత్తి పంట దాదాపు 6500 ఎకరాలు, 11000 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు.అకాల వర్షంతో పంట చేతికొచ్చే సమయాన నష్టపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆవేదనకు గురవుతున్నారు.రంగారెడ్డి జిల్లాలోనే తలకొండపల్లిలో అత్యధిక వర్షపాతం 117.20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ శివప్రసాద్ తెలిపారు.

**- అకాల వర్షంతో కూలిన ఇల్లు:** రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నీలకంఠి బిక్షపతి కి చెందిన ఇల్లు కూలిపోయింది.ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు.ఈ విషయాన్ని స్థానికుల ద్వారా అధికారులకు సమాచారం అందించడంతో కూలిన ఇంటిని బుధవారం గిర్ధవార్ శ్రవణ్ కుమార్,స్థానిక పంచాయతీ కార్యదర్శి సత్యం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షానికి కూలిపోయిన ఇంటి వివరాలు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు.ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని సహకారం అందించాలని బాధితుడు అధికారులకు విన్నపించారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లలో ఉండకూడదని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు తెలిపారు.

**- నిండుకుండలా వెల్జాల్ సహదేవి సముద్రం:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ సమీపంలో అతి పెద్ద చెరువు అయినా సహదేవి సముద్రం గడిచిన 45 సంవత్సరాలుగా ఎన్నడూ ఇంత భారీ మొత్తంలో నీరు రాలేదని స్థానికులు తెలిపారు.మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తలకొండపల్లి,రాంపూర్ గ్రామాలలో ఉన్న చెరువులు,కుంటలు నిండి అలుగులు పారడంతో వెల్జాల్ సహదేవి సముద్రానికి భారీగా వరద నీరు చేరడంతో చెరువు పూర్తిగా నిండి అలుగు పారడానికి సిద్ధంగా ఉందని అధికారులు పేర్కొన్నారు.45 సంవత్సరాల తర్వాత సహదేవి సముద్రం నిండి అలుగు పారుతుందనే సంతోషంలో పరిసర గ్రామాలైన వెల్జాల్,చౌదర్ పల్లి,మాదాయపల్లి, వెంకటాపూర్, సంగాయపల్లి, చెన్నంపల్లి,అంతారం గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య





**మండల విద్యాధికారి అంజిలయ్య**

**మర్పల్లి అక్టోబర్ 29 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుం దని, పోటీ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులచే విద్యా బోధనతో విద్యార్థులు ఉన్నత స్థాయి ఎదిగేందుకు సులువుగా ఉంటుందని మండల విద్యాధికారి అంజీలయ్య అన్నారు. మండలంలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి పాఠశాల ప్రాంగణం మొత్తం ట్రాక్టర్‌తో శుభ్రం చేయించారు. అదేవిధంగా పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు కేవలం 12 మంది విద్యార్థులే ఉన్నారని రెండు భవనాలు ఉండంగా ఒకటి శిథిలావస్థకు చేరిందని మరొక భవనానికి ఆ మరమ్మత్తులు చేయించేందుకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు నివేదిక అందించామన్నారు. తాత్కాలికంగా మరమ్మత్తులు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలకు మంచి రోజులు వచ్చాయని ఇకపై మా పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాల ఉండడంతో ఆనందోత్సవం వ్యక్తం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం





- నవీన్ యాదవ్,కు మద్దతుగా డోకూరు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం

**తలకొండపల్లి అక్టోబర్ 29(జనంసాక్షి):** పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు.బుధవారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలో కల్వకుర్తి నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లతోపాటు,ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తుందన్నారు.ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల ప్రచారంలో పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాహనాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**మారుతి కంపెనీలో కొత్తగా వచ్చిన విక్టోరిస్ కారు,కు రిబ్బన్ కటింగ్..**



**కడ్తాల్ అక్టోబర్ 29(జనంసాక్షి):** కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసి న మారుతి షోరూంలో కొత్తగా వచ్చిన మారుతి విక్టోరిస్ కారు ను మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,రాధాకృష్ణ మెమోరియల్ చారి టబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు.తమ పిలు పుమేరకు నూతన కారుని ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్,ను శాలువాతో సన్మానించారు.అదేవిధంగా షోరూం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శారద పాండు నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు మహేష్,షోరూం స్టాప్ మేనేజర్ ఏ విఎన్ రెడ్డి,రఘు, శీను,రాజు,నరేష్, పాల్గొన్నారు.

### కె షీట్ మాయ..!!

# రోగికి చికిత్స కోసం వాడిన మందుల నమోదులో జాప్యం

- వైద్య సిబ్బంది చేతివాటం డిశ్చార్జి తర్వాత మందుల నమోదు
- హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో లేని వైద్య సిబ్బంది
- అత్యవసర సమయంలో చరవాణిలో వైద్య సూచనలు చేస్తున్న డాక్టర్లు
- సరియైన వైద్యం మందక మృత్యువాత పడుతున్న పిల్లలు మాతృమూర్తులు

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (జనంసాక్షి):** కె షీట్ అనే మాట అందరం వినే ఉంటాం.. అదేనండి ఒక రోగికి రోజు చికిత్స అందిస్తూ వాడిన మందుల వివరాలు నమోదు చేసేది కె షీట్. ప్రభుత్వ ప్రవేట్ ఆసుపత్రుల్లో డాక్టర్లు వినియోగిస్తారు. ఇది అందరికీ తెలిసిందే. విచిత్రమేమిటంటే సర్కార్ దవఖానాల్లో సరిగ్గా అమలు కావడం లేదు. జిల్లా కలెక్టర్ తనిఖీల్లో బయటపడిన వైద్య సిబ్బంది తీరు మారలేదు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూర్ మాత శిశు ఆసుపత్రిలో కె షీట్ మాయ నడుస్తోంది. ఈ ఆసుపత్రిలో ప్రసవం కోసం వివిధ ప్రాంతాల నుంచి గర్భిణీ స్త్రీలు అధికంగా వస్తుంటారు. వారిని ఆసుపత్రిలో చేర్చుకున్నప్పటినుంచి ఏ రకమైన వైద్యం అందిస్తున్నారో నమోదు చేసే కే షీట్ సరిగ్గా అమలు కావడం లేదు. ఒక వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చుకుంటే డిశ్చార్జ్ అయ్యే వరకు ప్రతిరోజు అందించిన వివరాలు రోగికి వాడిన మందులు కె షీట్ నమోదు చేయవలసి ఉంటుంది. కానీ ఇక్కడి వైద్య సిబ్బంది పూర్తిగా అమలు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఒక వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చుకోగానే కే షీట్ ఇచ్చి కొన్ని రోజుల వరకు కే షీట్లు చికిత్స విధానం గురించి నమోదు చేసి తర్వాత డిశ్చార్జ్ అయ్యేవరకు నమోదు చేయరని తెలుస్తుంది. ఆసుపత్రిలో చేరిన వ్యక్తి డిశ్చార్జి అయిన తర్వాత కూడా చికిత్స అందించినట్లు తరువాత కె షీట్ చికిత్స విధానం గురించి వ్యక్తికి వాడిన మందులను నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాండూర్ మాత శిశు ఆసుపత్రిలో కే షిట్ సరిగ్గా అమలు చేయడం లేదని వికారాబాద్ జిల్లా కలెక్టర్ తనిఖీలో బయటపడింది. ఆసుపత్రిలో కే షిట్ కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వైద్యులకు సూచించిన ఇప్పటికీ సరిగ్గా అమలు జరగడంలేదని తెలుస్తుంది. ఆసుపత్రిలో చేరిన వ్యక్తి డిశ్చార్జ్ అయిన తర్వాత కే షీట్ లో నమోదు చేసిన మందుల ఆహార పదార్థాలకు సంబంధించినవి వైద్య సిబ్బంది చేతులు మారుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక వైద్య సిబ్బంది మధ్య సమన్వయం లోపించింది. హెడ్ క్వార్టర్ లో ఉండవలసిన డాక్టర్లు నర్సులు అందుబాటులో ఉండడం లేదు. గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరితే అత్యవసరంగా చికిత్స అందించడానికి డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో చేరిన తర్వాత ఏదైనా అత్యవసర చికిత్స అవసరముంటే డాక్టర్లు చరవాణిలో డ్యూటీ నర్సులకు సూచనలు ఇచ్చి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తుంది. తాండూర్ పట్టణంలో రెండు అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయి. రెండు ఆసుపత్రులకు వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెంట్ లను నియమించింది. వారి పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందించవలసి ఉంటుంది. కానీ వారు అందుబాటులో లేని కారణంగా ఆసుపత్రుల్లో అనార్థాలు జరుగుతున్నట్లు విమర్శ ఉంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు ఈ ఆసుపత్రి పై దృష్టి సారించి లోపాలను సరిదిద్దుతూ బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

